

# అందని న్యాయం



గంగామహాలక్ష్మి ఆమె పేరు.

గంగమ్మ ప్రఖ్యాతము. ఊరి వాళ్ళు "గంగీ" అని ముద్దుగా పిలుస్తారు. వృద్ధులు "గంగమ్మతల్లి" అని ఆప్యాయత ఒలకబోస్తారు.

"ఏరా గంగమ్మ పత్తి గంగిగోవు! !" అంటారు చాలామంది.

ఇందులో "గంగిగోవు" అన్న పేరు ఓ బిరుదు. ఇదికూడా ఒక బిరుదేనా? అని చులకనగా తీసిపారేసేవాళ్ళకు బోధపడకపోవచ్చుగాని దీర్ఘదృష్టితో ఆలోచించేవాళ్ళకు, దీనికన్నా "పద్మశ్రీ" సులభసాధ్యమని తేలికగా అర్థమౌతుంది.

ఈ బిరుదు ప్రసాదించిన వాళ్ళంతా ఇంచుమించు ఆమెను దోచుకుతిన్నవాళ్ళే.

"కూరగాయల కావిడిగాని తెస్తావా, గంగమ్మా?... ఈ పూట కూరేం లేదు..." అని నెప్పగా ఒకామె అడిగితే,

"పెరట్లో వంకాయలో నాలుగు పిందెలుండాలి, కోసుకెళ్ళు, పిన్ని" అంటుంది గంగమ్మ.

"చిన్నపిలగా తిరిగి వస్తానని చెప్పి ఇంకా అప్పు ఈ వేళకూడా వచ్చే సూచనే లేదమ్మా, గంగీ. అయినా, ఏమిటో ఈ మగాళ్ళు! ఒక రూపాయి లదికంగా చేతబెట్టి పోతే పిల్లల సొమ్మంతా తరిగిపోయినట్టు గోలు!" ఉస్సురంటుంది ఓ పొరుగింటి వదిన.

"అయ్యో, పోనీ, రూపాయిలేం ఉందా, వదినా?" అంటూ రొంటిన దోపిన రూపాయి తీసి ఇచ్చేసింది గంగి.

ఆ కూరగాయలకి డబ్బు కట్టుకుంటుందనుకోండి, ఈ రూపాయి తిరిగి రాదు. గంగమ్మతల్లి పట్టించుకోదు కూడా వట్టించుకోదు.

ఇంత పరువంగా ఉన్న గంగ

## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## సాధారణ దీపావళి కథల పోటీ

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నిర్వహించిన సాధారణ దీపావళి కథల పోటీలో బహుమతులు పొందిన కథలను ఈ ప్రత్యేక సంచికలో ప్రచురిస్తున్నాము.

పోటీకి వచ్చిన కథలను ఏ సందర్భంలోనూ తిరిగి పంపడం జరగదు. తమ కథలను ప్రచురణకు అంగీకరించినది, లేనిది తెలియపరచమని కోరుతూ పలువురు వ్రాస్తూ ఉంటారు. ప్రచురణకు అంగీకరించే పక్షంలో ఆ సంగతి రచయితలకు తెలియపరచడం జరుగుతుంది. అయినా, ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యంకాదు కనక ప్రచురణకు అంగీకరించిన 32 కథల వివరాలను ఈ దిగువ ప్రకటిస్తున్నాము:

1. పిచ్చుక —మెట్లపల్లి కామేశ్వర శర్మ
2. మృత్యుంజయుడు —వి. వి. రమణమూర్తి
3. క్షురకుంక ఉపదేశం —కొప్పాక జనార్దన శర్మ
4. మరబొమ్మలు —శివల జగన్నాథరావు
5. దగా—పగ —'శ్రీ ధర' (శ్రీధర వెంకట రాధాకృష్ణమూర్తి)
6. విధి బలీయమైనది —'శుమైతాంగి' (ఎమ్. ప్రభావతి)
7. బొంగరం —ఎస్. జయలక్ష్మి
8. పట్టు పరికిణి —పంతుల జోగారావు
9. కాలకూటం —ఎమ్. రామకోటి
10. లాస్ట్ ఛాన్స్! —నత్తిరాజు సత్యనారాయణరావు
11. కలవని పాయలు —సింగరాజు లింగమూర్తి
12. పువ్వులు నలగని రాత్రి —కలువకొలను సదానంద
13. జడ్డి —దొగ్గ జగన్నాథస్వామి
14. 'ఏడవకు నా తల్లి ఏడవకు తల్లి' —పైడిపల్లి సత్యానంద్
15. చీకటి చిందిన దీపం —శ్రీమతి సి. వి. కౌసల్య
16. పరిస్థితుల పలుగు రాళ్ళలో . . . —సి. ఎస్. ఆర్. లక్ష్మీప్రసాద్
17. 'నీ వన్నది నిజం, వదినా!' —సి. రవి శర్మ
18. సర్టిఫికేటు నవ్వింది —తాడిగిరి పోతరాజు
19. పరిధి లేని వ్యాసాలు —జంటకవుల చక్రపాణి (ఎమ్. చక్రధరరావు)
20. 'వారిజాక్షులందు...' —రావ్ & యాజి (వి. వనకుశాలరావు, పువ్వాడ తిక్కనసోమయాజి)
21. రాగద్వేషాలు —గొల్లపూడి రాజ్యలక్ష్మి
22. సద్గమయ —పాలపర్తి వేణుగోపాల్
23. పరమపద సోపానము —కె. సభా
24. నేను మనిషిని —భమిడిపాటి శకుంతలాదేవి
25. బంగారు కొండ —కొండముది శ్రీరామచంద్రమూర్తి
26. పిచ్చితల్లి —భాస్కర స్వర్ణాంబ
27. 'వాసాంసి జీర్ణాని...' —రామకృష్ణ భరద్వాజ (ఎస్. టి. పి. రామకృష్ణమాచార్యులు)
28. దేవుడు చేసిన మనిషి —తంగిరాల వేణుగోపాల్
29. సుఖం —ఎ. ఎస్. మణి
30. అంతరం —పిశపాటి ఉమామహేశ్వరమ్
31. కలకంఠి కల —కె. వివేకానందమూర్తి
32. మనసూ - మనిషీ —కాటూరు రవీంద్ర - త్రివిక్రమ్ (కె. వి. ఎస్. మూర్తి)

షావుకారుబిడ్డ కాదు. అసలామె తల్లిదండ్రులిద్దరూ గతించారు. వాళ్లు గడించింది కాకపోయినా, ఒక ఇల్లూ, ఒక ఎకరం పొలమూ నిలబెట్టి పోయారు. చెప్పుకోదగ్గ ఆస్తి కాకపోయినా, గంగమ్మ ఒక్క ప్రాణానికీ అదే హెచ్చు.

వాళ్లు పోయేనాటికి గంగమ్మ పసిది కాదు. పధ్నాలుగో ఏట ప్రవేశించింది. ఎడగా పెడగా ఆ వాడలో ఆమెకు చాలామంది బంధువు లున్నారు. దగ్గిర బంధువు మాత్రం ఒక్క నారాయణ. మేనత్త కొడుకు. ఒంటరివాడు.

నారాయణ జులాయిగా తిరిగి రౌడీగా రూపొందాడు. నారాయణ నారిగాడయ్యాడు. నారిగాడంటే చాలా మందికి భయం. కారణాలు కోకొల్లలు.

గంగి ఒంటిదయ్యాక దాన్ని అంటి పెట్టుకు తిరగాలని ఎంతో ప్రయాస పడ్డాడు నారిగాడు. కాని కుదరలేదు. ఇంతో, అంతో ప్రపంచాన్ని గ్రహించ గలిగిన గంగి నారిగాడి పేరు ప్రతిష్ఠల్ని బాగా గ్రహించగలిగింది. నీకూ, నాకూ అతకదు పొమ్మని చెప్పేసింది.

అతికీ అతకనట్లు మసులుకుంటూ ఉండేవాడు నారాయణ. చుట్టపుచూపుగా అప్పుడప్పుడు పలకరిస్తూ పోతూ ఉండేవాడు.

మిగిలిన బంధువుల ఆసరాతో గంగమ్మ జీవితాన్ని సాఫీగా లాక్కొస్తూంది.

కాలం దొర్లుతూంది.

కాలంతోపాటు గంగమ్మ యౌవనం వికసించింది.

గంగమ్మ అందమైనది. వర్ణించకుండా ముక్తసరిగా మూడు ముక్కల్లో చెప్పాలంటే, ఆమెది అందర్నీ ఆకర్షించే అందం.

పైరిబాగుల గంగమ్మనుండి సదరు అందాన్ని సుళువుగా దోచుకోవచ్చు ననుకొని భ్రమించిన కొన్ని భ్రమరాలు తారాస్థం మొదలెట్టాయి.

గంగిగోవుకి కూడా స్వయం సంరక్షణార్థం కొమ్ములు మొలుస్తాయి. కొమ్ములైతే మొలవలేదు గాని గంగమ్మకీ వయస్సే ఏవో పాఠాలు నేర్పింది. ఓరగా చూసిన పోరగాణ్ణీ, వెకిలినవ్వులు నవ్విన వెంగళప్పనూ బెదిరించింది. తల విదిలించింది.

"మా బావతో చెప్తా, జాగ్రత్త!" అని హెచ్చరించింది. నారిగాణ్ణి డాలుగా ప్రయోగించింది.

అదిరిపడ్డ వాళ్లు అదిరి పడ్డారకే బెదిరిపోయిన వాళ్లు ఆమె ఛాయలు. రాలేదు. అయినా ఒకరిద్దరు పట్టువిడవని

**సాధారణ దీపావళి కథల పోటీలో మూడవ బహుమతి పొందినది**

విక్రమార్కులు ఆమెను చాటునా మాటునా కవ్విస్తూనే ఉన్నారు.

గంగమ్మలో న్యాయముంది. ముందు చూపుంది. చిన్న నేరానికి పెద్ద శిక్ష విధించడం న్యాయం కాదు అనుకుంది. నారిగాడికి ఒక్క మాట చెప్పితే ఏమౌతుందో ఆమెకి తెలుసు. ఎందుకో ఏదో మిగలకుండా చేస్తాడు వాడు. చాలా పెద్దశిక్ష! అందుకని ఆప్యాయత ఒలకబోసే ఓ అత్తయ్యకూ, అభిమానించే ఓ వదినెమ్మకూ విషయం విడమరిచి చెప్పింది.

**ప్రేమ అంటే ఏమిటో ఇదమిత్థంగా చెప్పడం ఎవరికీ సాధ్యం కాదేమో! అయితే ఒకటి మాత్రం నిశ్చయం. ప్రేమించడం ప్రతి ఒక్కరికీ సాధ్యం. ప్రేమకు ఉన్న శక్తి అనంతమైనది. ప్రేమించిన హృదయంలో పిరికితనం అంతటినీ పారద్రోలి అమితమైన ధైర్య సాహసాలు ప్రసాదిస్తుంది. ఎదుటివారు ఆ ప్రేమకు అయోగ్యులని, మోసం చేస్తున్నారని స్పష్టమైతే జీవితం మీద విరక్తి పుట్టిస్తుంది.**

వాళ్ల కింత గడ్డి పెట్టమని చెప్పింది. తన కొకింత కాపుదలగా నిలబడమంది.

సరేనన్నారు. సందర్భంలో సందర్భంగా లోకాభి రామాయణ పారాయణం చేశారు.

“మీ అమ్మా, నాన్నా బ్రతికుంటే ఈపాటికి నీ వొక ఇంటిదానివి కాక పోయావా” అని వాపోయారు.

“ఈ పాటికి ఒక బిడ్డ తల్లి వయ్యుందు”వని నిర్ధారించారు.

“నారిగాడే తిన్నగా ఉంటే నీ కీ పాట్లు తప్పేవి” అని సూచించారు.

“ఏం జేస్తాం? వాడొక్తి పనికి మాలిన వాడయ్యా”డని ఆక్షేపించారు.

“నీ వైనా, గంగమ్మా, వాణ్ణే దారిన పెట్టుకోగూడదూ!?” అంటూ సలహా ఇచ్చారు.

“అయినా ఎవరి కెక్కడ రాసి పెట్టి ఉందో ఎవరి కెరుక, తల్లీ” అని భారమంతా ఆ పరాత్పరుడిమీద వానేసి పోయారు.

అది పెద్దపెద్దు బంగుల్లో ఒక పేట. పట్నంలో ఒక భాగమే అయినా, దాని వాతావరణాన్ని మాత్రమే సంతరించు కున్న ఓ పల్లె. వాడ దాటితే గుట్టలూ, పిట్టలూ. గుట్టల అవతల పొలాలూ, పొరంబోకులూ.

నేటికి ఎక్కువా, గానంవాకి తక్కువా జీతగాళ్లకు ఇలాంటి వాడలు అనుకూల నిలయాలు. అద్దెలూ తక్కువ. ఆర్భాటాలు తక్కువ.

ఈ కోవకి చెందిన గోపాలం ఆ వాడలో అద్దెకి దిగాడు.

అనేక పాట్లుపడ్డ గోపాలానికి ఆ ఉద్యోగం సంపాదించడం కష్టసాధ్యమే అయింది. పద్మవ్యూహాన్ని ఛేదించినట్లే అయింది. అలాగని, అతగాడు రొమ్ము విరుచుకొని తిరగలేదు. సహజంగా నమ్రత గలవాడు కావటాన, అణకువగా బుర్ర వంచుకుపోయేవాడు. ఉన్నది పై ఊరు కావటాన, అనువుగాని చోట అధికుల మనరాదన్న సూక్తిని అక్షరాలా పాటించేవాడు.

అత్యల్పకాలంలో ఆ వాడలోని ఆబాల గోపాలం గోపాలాన్ని యోగ్యుడన్నారు; బుద్ధిమంతుడన్నారు; ఇలాంటివే అనేక పర్యాయపదాలు వాడారు.

మగువ మనసు మారుని కెరుక!

గంగమ్మకు మంచివాళ్లంటే చాలా ఇష్టం.

మారుడే సోకించాడో, మారుతమే సోకించిందో తెలియదు గాని, మొత్తానికి గోపాలం మంచితనం గంగమ్మ చెవులను సోకింది.

అడపా దడపా గోపాలాన్ని చూసే ఉంది.

అందగాడే!

ఈ మాట అనుకోగానే ఆమె మనస్సు ఆహోలాగయింది. ఒళ్లు పులకించింది. ఎక్కడో దాగి ఉన్న సహజ బీజం మొలకెత్తింది.

ఈ మారు గోపాలం తారసపడ్డప్పుడు అతనికేసి ఆప్యాయంగా చూసింది.

# జైరాజ్

కాని అతగాడు వంచిన తల ఎత్తితేగా!

‘ఎంటో పిచ్చి మాలోకం’ అనుకుంది. అనుకొని ముసిముసి నవ్వులు నవ్వుకొంది.

అతగా డెన్ని మార్లు ఎదురయినా అలాగే జరిగింది, గంగమ్మకి కోపం

# దివిలో దీపాలు

**ఆకొండి సత్యనారాయణమూర్తి**

వత్తులు వరిగిపోయినా
ప్రమిదలు విరిగిపోయినా
ఇంధనం ఇగిరిపోయినా
ఇంక మన దీపా లుజ్జ్వలంగా
ప్రజ్వరిల్లవు.
ఏడాది కొమారు
వెలిగించే దీపాల్లో కూడా
ఏదో సంకుచితత్వం ఉందేమో !
వాటి వెలుగులు ఇల్లు దాటీ, సందు దాటి
ప్రసరించవు.
ఏ లోపాలూ లేని కాంతిదీపాలు
అందరికీ అగుపించేలా
నిత్యం వెలిగించి దీపావళి చేసుకుంటున్న
ఆకాశం ఎంత ధన్యజీవి ! ★

వచ్చేసింది. తనలో తాను తర్జనభర్జన అయింది. తనకి వచ్చిన కోపం నిజంగా కోపం కాదని తెలుసుకొని ఫక్కున నవ్వేసింది. ఎవరైనా చూశారేమోనని గాభరాతో చుట్టూ చూసుకుంది.

‘గోపాలం మంచివాడు. . . చాలా చాలా మంచి. ..’ అని మురిసిపోయింది.

మురిసిపోగానే సరిపోయిందా?

సరిపోదు.

కనక మార్గాంతరాలు అన్వేషించింది. తానే భ్రమరాంబగా మారింది.

ఓమాటు గోపాలం ఒంటరిగా తటస్థిస్తే కిసుక్కుమంది. ఉలికిపడి అతగాడు తలెత్తాడు. చిరునవ్వు చిందించింది. గాభరాపడి అతగాడు వేగం హెచ్చించాడు.

మరోమాటు అలాంటి అవకాశమే చిక్కినప్పుడు చిన్నగా దగ్గింది. ఈ మాటూ తలెత్తాడు. ఆమె ఓరగా ప్రసన్నంగా చూసిన చూపులకు అలజడి చెందాడు.

ఇంకోమారు ఏదో గొణిగింది. గోపాలంకూడా ఏదో గొణుక్కుంటూ దాటిపోయినట్టు లీలగా వినిపించింది. గంగమ్మ పరవశించింది.

వచ్చిన అవకాశాన్నల్లా జారవిడవకుండా సద్వినియోగపరుచుకొంది గంగమ్మ. వ్యవహారాన్ని ఓ కొలిక్కి తెచ్చింది. ప్రణయాన్ని రాచబాటలోకి తెచ్చి పడేసింది.

ధ్రువపడ్డ ప్రణయం ఏకాంతాన్ని కోరింది.

మనస్సులు విప్పి మాట్లాడుకో వద్దూ, మరి!

అందు కనువైన చోటు దగ్గిర్లోనే దొరికింది. ఊరిబయట గుట్టల్లో రాళ్లు తవ్వకోగా ఏర్పడిన లోతైన గోతులు.

ఈ గోతుల్లో హృదయపు లోతులు తెలుసుకున్నారు. “నీవు లేందే ఈ ప్రపంచమే లేదు” అనేవాడు గోపాలం. “నాకూ అంతే” అని సంక్షిప్తంగా సమాధానమిచ్చేది గంగి. వారు హద్దులు మీరలేదు.

గంగి ప్రాపకానికని పోటీచేసి ధరావతులు కోల్పోయిన అభ్యర్థులు కొందరు, “గంగి అంతటి అందని ఫలమా?” అని ఆశ తీరక ఆమెనే పరిశీలిస్తూ ఉండేవారు. అట్టి పరిశీలనలో వారు కోల్పోయిన స్థానాన్ని గోపాలం సంపాదించబోతున్నాడని పసిగట్టారు. ఈర్ష్య ప్రోత్సహించగా పరిశోధనలు ప్రారంభించారు.

గుసగుసలాడారు. గట్టిగా అనలేక పోయారు.

నారిగాడంటే భయమో!. . . లేక ఎంతలేదన్నా గోపాల్మం మంచివాడనో!. . .

నారిగాడి మనస్సు కలుక్కుమంది. ఆ నోటా ఆ నోటా ఆ గుసగుసలు వాడి చెవుల సోకాయి. గంగమ్మ ఏ నాటికైనా తనదేనని ఆశించాడు. ఇప్పు డీ పరిణామం

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# 'కుటుంబ నియంత్రణం' కథల పోటీ

కుటుంబ నియంత్రణానికి (ఫామిలీ ప్లానింగ్) సంబంధించిన కథల పోటీ నిర్వహించడానికి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నిశ్చయించిందని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము. రచయితలు, రచయిత్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉత్తమమైన కథలు అందజేయాలని, మా కృషి విజయవంతం కావడానికి తోడ్పడాలని కోరుతున్నాము.

ఉత్తమమైన కథలకు 2,000 రూపాయల బహుమతులు లభిస్తాయి.

| | |
|---|---|
| మొదటి బహుమతి | రు. 1,000 |
| రెండవ బహుమతి | రు. 600 |
| మూడవ బహుమతి | రు. 400 |

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి:

1. ఇతివృత్తం కేవలం కుటుంబ నియంత్రణానికి మాత్రం సంబంధించినదై ఉండాలి.
2. స్వీయ రచనలు మాత్రమే పంపాలి. అనువాదాలు, అనుసరణలు పంపరాదు. కథలతోబాటుగా వ్రాత మూలకంగా తదనుగుణమైన ప్రకటన పంపాలి.
3. రచన 12×8 అంగుళాల సైజులో 12 పేజీలకు మించరాదు. కాగితానికి ఒకపక్కనే సిరాతో వ్రాయాలి.
4. కవరు మీద 'కుటుంబ నియంత్రణ కథల పోటీకి' అని వ్రాయాలి.
5. కలం పేరుతో వ్రాసేవారు అసలు పేరు కూడా వ్రాయాలి.
6. పోటీకి వచ్చిన కథలను ఏ సందర్భంలోనూ తిప్పి పంపడం జరగదు.
7. కథలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మౌంట్‌రోడ్, మద్రాసు-2' కు పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.
8. బహుమతి పొందని కథలలో యోగ్యమైన వాటిని ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉంది.
9. ఈ కథల పోటీ విషయంలో అన్నిటా ఎడిటర్‌దే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించడం జరగదు.

**కుటుంబ నియంత్రణం కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది**

**1970 డిసెంబరు 24**


వాడి మనస్సుని కల్లోలపరిచింది.

ఆ వాడు ఆదివారం. పెట్టని ప్రాకారాల నీడల్లో ప్రేయసీప్రియులు కలుసుకున్నారు.

"గోపీ!. . ."

"ఏం, గంగీ?"

"మా బావకు చెప్పి పెళ్లి ఏర్పాట్లు చేయిస్తాను."

"గంగీ!" గర్జన వినపడింది. దిక్కులు పిక్కటిల్లాయి.

ఇద్దరూ తలెత్తి చూశారు.

ప్రాకారపు టంచున . నారిగాడు!!

ప్రళయకాల రుద్రుడు!

గంగమ్మ భయపడలేదు.

గోపాలం నిలువెల్లా వణికిపోతున్నాడు.

నారిగాడూ నిలువెల్లా వణికిపోతున్నాడు!

కాని ఇద్దరి పరిస్థితుల్లో ఆకాశానికీ, పడమరకీ ఉన్నంత వ్యత్యాసముంది.

ఓ క్షణం నిశ్శబ్దం ఆవరించింది.

"ఈ నారిగాడిసంగతి నీకు తెలియదురా గోపీ! ముక్క ముక్కలుగా నరికి కాకులకీ, గద్దలకీ వేస్తాను. కాచుకో" అని గట్టిగా అరిచి గిర్రున తిరిగి వెళ్లిపోయాడు నారాయణ.

ఆ అరుపుల ప్రతిధ్వనుల ప్రకంపనలు ప్రేమికుల చెవుల్లో మార్మోగాయి.

గంగినికూడా భయం ఆవహించింది.

ఆ అదిరిపాటునుండి తేరుకోవడానికి ఇద్దరికీ వీలుపడలేదు.

ఎలాగో ధైర్యాన్ని కూడదీసుకుని గంగమ్మే మాట్లాడింది. "నీకేం భయం లేదు, గోపీ, నడు" అంది.

మౌనంగా విడిపోయారు.

అసలే బరితెగించిన వాడు. అందులో కోపాగ్నితో దహించుకుపోతున్నవాడు. బీడీమీద బీడీ కాలుస్తున్నాడు. అవాకులూ చవాకులూ పేలుతున్నాడు. బూతులు మేళవించి అరుస్తున్నాడు.

'మంచివాడట. . . మంచివాడు . . . థూ. . .' కాండ్రించి ఉమ్మేసి బూతు జతచేశాడు.

'నంగనాచి!' గొణుక్కున్నాడు.

కూర్చున్న చోట కూర్చోలేక పోతున్నాడు.

నిలబడ్డ చోట నిలబడలేక పోతున్నాడు.

కోరీలకాడనుండి నారిగాడు రావడం చూసిన వాళ్లున్నారు. ఆ వెనకనే ప్రేమికులు రావడం చూసిన వాళ్లూ ఉన్నారు. వారూ, వీరూ కలిశారు. సూత్రధారులు పక్కన చేరారు.

విషయం బోధపడినట్లు తల లాడించారు. వాళ్లలో వాళ్లు గుసగుసలాడుకున్నారు. ఫలితం చాటుగా ప్రకటించారు.

"ఇంకేముంది? గోపాలం పని గోహోవిందా!" అన్నారు.

"తెల్లారేపాటికి సఫా!" అన్నారు.

"తిరుగులే" దన్నా డొకడు.

"తప్పదు" అన్నాడు ఇంకొకడు.

తెల్లవారింది. వాడ మేలుకొంది.

గుట్టలవేపునుండి పరుగెత్తుకొని వస్తున్నా డొకానొక రామస్వామి.

"ఇంకేముంది? గోపాలం శవదర్శన మిచ్చుంటాడు!" అన్నాడు ఒకానొక ఆంజనేయులు.

గుప్పుమన్నది వార్త.

రణగొణధ్వనులు చెలరేగాయి! అను కున్నంతా అయిందనుకుంటున్నారు.

ఇంతకీ ఆ వచ్చినవాడు మాట్లాడనే లేదు. సేదదేరుతున్నాడు.

"ఏమిటోయ్ సంగతి?" ప్రశ్నించా డొకడు. వార్త ఖాయపరచాలి మరి!

"నారిగాడు చచ్చి పడున్నాడు!" వార్త... ఒగుర్పు. స్తంభించిపోయారు యావన్మందీ!

"కోరీల్లో బోర్లాగా చచ్చిపడున్నాడు. రక్తంమడుగు!" ఆయాసపడుతున్నాడు.

"సరిగా చూశావా?" నమ్మలేనివాని ప్రశ్న.

"భలేవాడివే!" నమ్మించడానికి సమాధానం.

ఒకరి తరవాత ఒకరు పరుగులెత్తారు గుట్టలవైపు. నిజాన్ని నమ్మక తప్పలేదు!

పట్నంగాన పరుగులెత్తింది వార్త.

పది నిమిషాల్లో పరుగులమీద వచ్చారు రక్షకభటులు.

మట్టిబుర్రలూ, మంచి బుర్రలూ కలిసి పనిచేశాయి.

"ఇది గోపాలం పనే అయుండాలి" అంటూ సందేహాన్ని వెలిబుచ్చారు.

"అయుండాలేమిటి?... ఖచ్చితంగా వాడే." ఉద్రేకం పెరిగి మరో మాటన్నారు.

అసలే పోలీసులు...

ఇంతో అంతో ఆధారం దొరికింది.

కూపీలు తీశారు.

కథ బయటికి వచ్చింది.

"సందేహం లేదు" అన్నారు.

"ఎక్కడా గోపాలం?" అని అడిగారు.

అనుమానితుణ్ణి పట్టుకునేందుకు పరుగులెత్తారు.

గంగమ్మ గొల్లుమంది... ఇంటికాడ కేవలం నారాయణ చచ్చాడన్న వార్త విని... ఎంతైనా మేనబావ! ఒక్కగా నొక్క దగ్గిరవాడు.

ఓదారుస్తున్నారు వార్త తెచ్చిన ఆడ వాళ్లు.

అంతలో మరో వార్త!

"చూశారా! చూశారా! ఏమీ ఎరగని వెల్లుల్లిలా గుంటాడే గోపాలం! వాడేనటా

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# విరోధికృతు ఉగాది నవలల పోటీ

# రు. 11,000 బహుమతులు

ప్రతి ఏడాదివలెనే విరోధికృతు ఉగాది సందర్భంలోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నవలల పోటీ నిర్వహిస్తున్నది. సాధారణ ఉగాది నవలల పోటీకి 11,000 రూపాయల బహుమతులు ఇచ్చాము. రచయితలను ఇతోధికంగా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఉగాది నవలల పోటీకి కూడా రు. 11,000 ల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొని పాఠకులకు ఉత్తమమైన నవలలు అందజేయాలనే మా సంకల్పం సఫలం కావడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

## మొదటి బహుమతి రు. 5,500
## రెండవ బహుమతి రు. 3,300
## మూడవ బహుమతి రు. 2,200


**పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి :**

1. రచన 250 అరఠావు 8"×12" సైజు కాగితాలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయ రచనలేకాని అనువాదాలు పంపరాదు.
5. కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
6. బహుమతులు పొందని రచనలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పిపంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్లలు అంటించిన, చిరునామా ఉన్న కవరు జతపరిచి పంపవలసిఉంది. లేకపోతే వాటిని తిప్పిపంపడం జరగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2'కు పంపాలి.
9. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
10. ప్రచురణకు ఏ కలంపేరో ఉపయోగించినా, తమ అసలుపేరును విధిగా వ్రాయాలి.

ప్రథమ బహుమతి పొందిన నవల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది.

రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది :

**1971 జనవరి 15**



"ఈ ఒక్క సాయం చెయ్యండి, బాబూ! చచ్చి మీ కడుపున పుడుతాను."
"అయితే చెయ్యను!"

దీనంతటికీ మిడిమూలం!. . . పీక పిసికి గోతిలో పారేశాడంట!" గుండెలు బాదుకుంటూ చెబుతూంది ఒక ఇల్లాలు. చూసిన పాపాన్న పోలేదు గాని సానుభూతి ప్రేరేపించగా ఉత్ప్రేక్ష!

ఈ వార్త విన్న గంగి దిగాలు పడి పోయింది.

లబోదిబోమంది మరొక్కసారి.

"అన్యాయం!. . . అత నలాంటి వాడు కాదు" పిచ్చిగా అరిచింది గాయపడ్డ గంగమ్మ.

ఏ నోట విన్నా గోపాలమే కారకుడు!

పదుగు రాడు మాట పాడియై ధరజెల్లునన్నారు పెద్దలు.

పోలీసులు నికరంగా గోపాలాన్నే అనుమానించారు.

గోపాలం ఇంటికి వెళ్లిన పోలీసుల్ని తాళంకప్ప వెక్కిరించింది.

"మరింకేం?. . . గోపాలం పరారయ్యా"డన్నారు.

'గోపాలం పరారయ్యాడా?' నమ్మలేక పోయింది గంగమ్మ.

శవపంచాయతీ జరిగింది.

ఎవ్వరూ గొంతు పిసకలేదని తేలింది.

విషప్రయోగమూ కాదట!

ఎత్తునుండి పడడంవల్ల ముఖం చితికి చచ్చాడు.

"కాలు జారి పడ్డాడేమో?" అను మానం వ్యక్తపరిచాడు ఒకడు.

"ఛ! ఛ! ఇంత రక్తికట్టిన వ్యవహారాన్ని పెడదోవకు నెట్టకోయ్. . . గోపాలం తోసి ఉండకూడదా?" అందుకున్నాడు మరొకడు. బహుశః అభ్యర్థుల్లో ఒకడు— నిజంతెలియకపోయినా ఈర్ష్యాగ్రోద్బలం.

ఎవ్వరూ పెడతోవన పడలేదు.

పోలీసులు సాక్ష్యాలను సేకరించారు.

పగలు జరిగిన ఉదంతమంతా [illegible] చెప్పారు చూసినవాళ్ళు. రాత్రి జరిగింది చూసినవాళ్ళు లేరు.

ఒద్దరు మాత్రం రాత్రి పది గంట లప్పుడు గోపాలం అటుగా వెళ్ళడం చూశామన్నారు.

"గోపాలం లా గున్నాడు" అన్నాడు ఒకడు.

"గోపాలమే అయుండాలి... ఏంతైనా చీకటి గదా మరి!" అన్నాడు రెండో వాడు.

పోలీసులు గంగమ్మనికూడా పరామర్శిం చారు. అమాయకంగా ముందురోజు జరిగింది జరిగినట్టు చెప్పేసింది గంగమ్మ. గోపాలం మాత్రం ఎన్నడూ అలాంటి పని చేయ డంది.

గోపాలానికి, నారాయణని హతమార్చ డానికి బలీయమైన కారణం ఉందని కథలల్లారు పోలీసులు.

గోపాలం కొరకై అన్వేషణ ప్రారంభించారు.

మరునాడు కోరీల ఆవల ఒక మైలు దూరంలోగల పల్లెలో దొరికాడు నిందితుడు.

సంగతేమిటి చెప్పమని నిర్బంధిం చారు పోలీసులు.

నా కేమీ తెలియదు మొర్రో మన్నాడు గోపాలం.

అనకూడదు గాని ఏవేవో ఉపాయాలు ప్రయోగించారు పోలీసులు. లాభం లేక పోయింది.

ముదాయి నేరాన్ని ఒప్పుకోలేదు.

సామాన్యంగా ఎవరు మాత్రం ఒప్పుకుంటారు? ఎవరైనా అంతేలే! అనే నిర్ణయానికి వచ్చారు.

గోపాలాన్ని ఊచలచాటుకి పొమ్మన్నారు. శీఘ్రం కేసు బనాయించారు.

[illegible] ఖ్యానాన్ని క్లుప్తంగా వివరించి, హతుడు ఆదివారం పట్టపగలు గంగీ గోపాల ప్రణయఘట్టాలను కళ్ళారా తిలకించిన వాడై, గంగికి బావ అగుటచేతను, ఆమెపై ఆశలన్నీ నిలుపుకున్న వాడగుట చేతను, అసూయా ప్రభానితుడై, కోపోద్రిక్తుడై, రెచ్చిపోయి గోపాలాన్ని చంపుతానని బెదిరించినట్టు, అందుపై ముద్దాయి గోపాలం భయపడినవాడై, కేవలం ప్రాణభయంతోనే అయినప్పటికీ, మాయోపాయం పన్ని హతుని కోరీల వద్దకు రావించి, ప్రమత్తుడై ఉన్న హతుని చాటుగా లోతైన కోరీ గోతిలోకి కూలదోసి బలవన్మరణం పాలు చేశాడని నిరూపణ కలదనీ, హత్యానంతరం ముద్దాయి పరారై పోవడం దానికి మరింత బలమైన సాక్ష్యమనీ సేకరించిన ఇతర సాక్ష్యాధారాలతో కేసు న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ జరిపించి న్యాయం చేకూర్చవలసినదిగా మనవి చేశారు.

న్యాయస్థానాలకు కొత్త లేనిది పాత నిజం.

విచారణ వాయిదా పడింది.


లోకులు కాకులై కూసినా, గంగమ్మ మాత్రం గోపాలం ముమ్మాటికీ నేరస్థుడు కాదని వాదించింది.

"బావ కాలు జారి పడి ఉండ కూడదా?" అని ప్రతిపాదించింది.

"అయినా రౌడీగా తిరిగేవాడు, బావ కెంతమంది విరోధులో! ?" అంటూ సందేహం వెలిబుచ్చింది.

ఈ సందేహాలే వెలిబుచ్చుతూ వెళ్లి రామనాథం కాళ్ళమీద పడింది. గోపాలాన్ని రక్షించమంది. అత నలాంటి వాడు కాదనీ, నత్తి అర్భకుడనీ ఆయనకి నచ్చ చెప్పింది. సాక్షులెవరయినా ఉన్నారా అని రంగనాథం అడిగితే, లేరని చెప్పింది. అవతలి సాక్షులంతా గోపాలం మీద ఈర్ష్యతో ప్రవర్తించారనీ, వారిలో లోగడ ఒకొక్కడూ ఏ విధంగా తన ప్రాపుకై ఆరాటపడిందీ విపులంగా చెప్పింది. కావాలంటే ఆ నాటి అత్తయ్య, వదినె ఉన్నారంది.

కుక్కతోక పట్టి గోదావరీదడం చాలా కష్టమని వ్యక్తపరిచాడు రంగనాథం.




"అబ్బ! నన్నెందుకే [illegible] స్తావు? దువ్వెన దాచిపెడ్తావు. గడ్డం గీసుకోవడానికి [illegible] మాసిన బట్టలతోనే ఆఫీసుకి వెళ్లమంటావు. ఛీ! ఛీ! ఆ లేడీ టైపిస్టు నన్ను ఈ వేళ ఉద్యోగంలోంచి తీసేస్తానులే!"

భగవత్ప్రసాదితమైన చెవులు మాత్రమే కలవాడై, ప్రాసిక్యూషన్ వారి పీతికోదంతం విన్నవాడై, బాధ్యతా యుక్తుడై న్యాయమూర్తి ముద్దాయిని "నేరం చేశావా?" అని ప్రశ్నించారు.

"లేదు." గోపాలం సమాధానం.

"నీ తరఫున వాదించడానికి ఎవరయినా వకీలును పెట్టుకున్నావా?"

మాట్లాడలేదు గోపాలం. ఎందు కంటే నా అన్నవారు అతని కెవ్వరూ లేరు.

అంతలో. . . న్యాయస్థాన గౌరవ మర్యాదలన్నింటినీ పాటిస్తూ లేచి నిలబడి ఉన్నతాసనాన్ని సమీపించి, వకాల్తానామా దాఖలు చేశాడు వకీలు రంగనాథం.

ఊపిరి పోసుకున్నాడు గోపాలం.

గోడు గోడున ఏడ్చింది గంగమ్మ.

జాలిదలచిన రంగనాథం వాదించడానికి ఒప్పుకున్నాడు.

ముద్దాయినుండి ఏమీ రాబట్ట లేకపోయాడు రంగనాథం.

"నేరం చెయ్యని వాడివి ఊరు విడిచి పారిపోయా వెందుకయ్యా? కనీసం అదైనా చెప్పవయ్యా" అన్నాడు.

"నారాయణ చంపేస్తాడని భయంతో పారిపోయాను, అంతే" అన్నాడు.

వాయిదాలమీద వాయిదాలు నడి చాయి.

విచారణ సాగినకొద్దీ పటిష్ఠంగా సాగింది ప్రాసిక్యూషన్ కథనం.

డిఫెన్సు పేలవమయింది.

ప్రతి వాయిదాకి హాజరయ్యేవి గంగమ్మ. దీనంగా చూసేవాడు గోపాలం.

గుడ్లనీరు గుడ్ల కుక్కుకునేది గంగమ్మ.

వాదోపవాదాలు జరిగాయి.

గంగమ్మ సమక్షంలో హతుడు ముద్దాయిని చంపుతానని బెదిరించడం నిజమనీ, ప్రాణభయంతో నైనప్పటికీ ముద్దాయి పటిష్ఠంగా ప్లాను వేసి హతుని హత్యాస్థలానికి రావించడము, అతడు కోరీలవైపు వెళ్లడము చూసినవారున్నారు కనక యథార్థమనీ, ముద్దాయి పరారీ కావడం నేరాన్ని మరింత బలపరుస్తుందనీ, కావున ముద్దాయి ఈ హత్యానేరం చేశాడని అనుమానపుటంచులు దాటి ఋజువయిందనీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నొక్కి వక్కాణించారు.

నిందితుడు హత్య చేయగా కళ్లారా చూసినవాళ్లు లేరనీ, హతుడు ప్రమాదవశాత్తూ పడిపోవడంగాని, లేక లోకులో పేరుపడ్డ కారణాన్న వేరే విరోధి ఎవరయినా ఈ నేరం చేసి ఉండవచ్చనీ, ప్రాసిక్యూషన్ సాక్షులందరూ ముద్దాయిపై శత్రుత్వ పాటమరించినవారని డిఫెన్సు వాదించిందనీ, పై కారణాలవల్ల ప్రాసిక్యూషన్ వారు నిందితుడు హత్య చేశాడని అనుమానపుటంచులు దాటి నిరూపించలేదని పాపం, గట్టిగానే చెప్పాడు రంగనాథం.

విచారణ ముగిసింది.

ముద్దాయి గోపాలం నేరస్థుడుగా పరిగణింపబడ్డాడు.

ఏడేళ్లు కఠిన శిక్ష విధించామని తీర్పు చెప్పారు.

న్యాయస్థానంలోనే దుఃఖాన్ని ఆపుకో లేకపోయింది గంగమ్మ.

గోపాలాన్ని ఆ రోజు సెంట్రల్ జైలుకి పంపిస్తారు.

పరామర్శించడానికి వెళ్లింది గంగమ్మ.

గంగమ్మ కథ అంతా ఎరిగి ఉన్న పోలీసులు జాలి తలచి ప్రేమికులను ఏకాంతంగా కలుసుకోనిచ్చారు.

"గోపీ!" అంటూ భోరున ఏడ్చింది గంగమ్మ, ఒక్కమారు గోపీని అమాంతంగా కౌగిలించి.

"ఊరుకో, గంగీ!..." ఊరుకో..."

ఓదార్చాడు గోపాలం.

"నీ కొరకు ఎంత పాటుపడ్డానో నీకు తెలియదు, గోపీ!" అంటూ వాపోయింది గంగమ్మ.



ఒకొక్కటిగా

ఫోటో—ఎమ్. ఎస్. సౌందరరాజన్

(తిరుచిరాపల్లి–14)

"నా కంతా తెలుసు, కళ్లారా చూశాను కదా!" సముదాయించాడు గోపాలం.

"నీ కెలా తెలుస్తుంది, గోపీ! . . . నీ. కెలా తెలుస్తుంది! ?" వెర్రి బాదు కుంది గంగమ్మ.

"నా కంతా తెలుసు, గంగీ. . . ఆ రాత్రి నీ ఇంటికి వచ్చాను."

"ఆఁ!" అంటూ కూలబడిందిగంగమ్మ.

"నారాయణ నీ ఇంట్లో ఉండటం చూశాను. నీ ప్రేమకలాపాలన్నీ విన్నాను. నీ ప్రేమే నిజమైతే ఆ గోపీగాణ్ణి ఇప్పు డున్నపాటున కోరీలకాడకి తీసుకు వస్తావా అని వాడిగాడు అనడం విన్నాను. సరేనద అన్నావు. క్రోధంతో నిన్ను వెంటాడాను. . . జరిగింది చూశాను. . . పరారయ్యాను. . . గంగీ! పరారయ్యాను నేరం నా మీదికి రావాలనే పరారయ్యాను . . ." మరి మాట్లాడలేకపోయాడు గోపాలం.

కూలబడ్డ గంగమ్మ లేవలేకపోయింది.

క్షీరనీర న్యాయాన్ని జరిపించగల రాయంచనుబోలు న్యాయమూర్తులు లేరు.

న్యాయవీణ మీటితే అపశ్రుతి పలికింది.

★